Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 335
పేజీలు : 3
శనివారం 11.07.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## బీఎస్ఎన్ఎల్ శాటిలైట్ ఫోన్ ధర 1.34 లక్షలు



**టీ మీడియా ,జూలై 10, ఢిల్లీ బ్యూరో :** మొబైల్ టవర్ సిగ్నల్ లేని చోట కూడా ఫోన్ కాల్స్ చేసుకునే అవకాశం కల్పిస్తూ బీఎస్ఎన్ఎల్ సరికొత్త శాటిలైట్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అడవులు, సముద్ర ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, విపత్తులు సంభవించిన చోట ఈ ఫోన్‌తో మాట్లాడొచ్చు. దీని ధర రూ.1,34,166. దీనిని సొంతం చేసుకోవాలంటే ముందుగా కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతి లేకుండా దీనిని వాడటం చట్టపరమైన సమస్యలను తెచ్చిపెడుతుంది. ఈ ఫోన్ నేరుగా ఉపగ్రహాలతో అనుసంధానం అవుతుంది. దీంతో సెల్యులార్ నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లోనూ వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. రక్షణ శాఖ, సముద్ర రవాణా, విపత్తు నిర్వహణ బృందాలు, గనుల పరిశ్రమ, మారుమూల ప్రాంతాల్లో పనిచేసే సంస్థలు, సాహస యాత్రికులు..మొదలైనవారిని దృష్టిలో పెట్టుకొని శాటిలైట్ ఫోన్‌ను రూపొందించారు.

# భద్రాద్రి రామయ్య మీద ఒట్టు



- 117 సీట్లతో మళ్లీ మాదే అధికారం
- రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా ,జూలై 10, చింతకాని (ఖమ్మం ) :** వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2029 మే, జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ యత్నిస్తోందన్న రేవంత్? రెడ్డి, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని వెల్లడించారు. భద్రాచలం రాముడి మీద ఒట్టు, వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్, అతని బంధువులు, దొంగ సర్వేలను ఓడిస్తామని సవాల్ చేశారు. ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని చేస్తామని, కేసీఆర్? కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, రైతు భరోసా నిధులను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే తన గుండె పులకిస్తోందన్న సీఎం, రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణమని, తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పని చేసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో ఎన్నికలకు వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కోగలరని కొందరు తనను ప్రశ్నించారని గుర్తు చేశారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే చెప్పానని, ఎన్నికల్లో తమ పార్టీకి 64 సీట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో మరో రెండు సీట్లు వచ్చాయన్నారు.

### పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశాం

బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వస్తాయని చేవెళ్ల సభలో చెప్పానని, చేవెళ్ల సభలో చెప్పినట్లే బీఆర్ఎస్‌కు గుండు సున్నా సీట్లు వచ్చాయని తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ తాను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారన్న ఆయన, అన్ని ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశామని అన్నారు. కౌరవ వంశాన్ని (కల్వకుంట్ల కుటుంబం) తెలంగాణ గడ్డ మీద నుంచి తొలగిస్తామని, కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా అణగ దొక్కేవరకు విశ్రాంతి తీసుకోనని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీ లిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 మే, జూన్‌లో జరుగుతాయి. అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, ఎంపీ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం. 117 సీట్లు గెలుస్తామని భద్రాచలం రాముడి మీద ఆన. - రేవంత్? రెడ్డి ముఖ్యమంత్రి

### కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు

నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని, నేడు వరి వస్తే కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నామని రేవంత్? రెడ్డి అన్నారు. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారని, కేసీఆర్ ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకో కాకిలా మాడిపోతావని ఎద్దేవా చేశారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్ అని వెల్లడించారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని, కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయని, వారి కుటుంబంలో ఒకరిని చూస్తే ఒకరికి నచ్చదని విమర్శించారు.

### భద్రాచలం రాముడు మునగాలా?

మేడిగడ్డలో నీళ్లు నింపాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, ఒకవేళ మేడిగడ్డలో నీళ్లు నింపితే భద్రాచలం మునుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాజకీయాల కోసం భద్రాచలం రాముడు మునగాలా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో రాత్రి మంతనాలు చేస్తున్నారని ఆరోపించిన సీఎం, బీజేపీతో మంతనాలు చేయట్లేదని హరీశ్‌రావు ప్రమాణం చేస్తారా? అని సవాల్? విసిరారు. తాటిచెట్టంత పెరిగిన ఆయనకు బుర్రలో గుజ్జు లేదని ఎద్దేవా చేశారు.

### ట్రంప్‌ను చంపేందుకు...

# ఇరాన్ మాస్టర్ ప్లాన్?

- ఇజ్రాయెల్ నిఘా వర్గాల హెచ్చరిక



**టీ మీడియా ,జూలై 10, ఢిల్లీ బ్యూరో :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ పన్నిన తాజా కుట్రలను ఇజ్రాయెల్ నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఇజ్రాయెల్ వాషింగ్టన్‌తో పంచుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ ఘర్షణలు మట్నదలైన వేళ ఇజ్రాయెల్ నివేదిక సంచలనం రేపుతోంది. ఇది పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుందేమోనన్న ఆందోళనలను పెంచుతోంది. అటు తాజా ఘర్షణలను ట్రంప్ నెతన్యాహుకు వివరించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తెలిపింది. ఇరువురి మధ్య కొనసాగుతున్న నిరంతర చర్చల్లో భాగంగా గల్ఫ్‌లో అమెరికా కదలికలపై నెతన్యాహుకు ట్రంప్ సమాచారం అందించినట్లు పేర్కొంది. ఇదే సమయంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్, ఆయన అనుచరుల తీరుపై నెతన్యాహు ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ఉనికికి వ్యతిరేకంగా వారు ప్రకటనలు చేస్తున్నారని ట్రంప్‌నకు చెప్పారు. ఇజ్రాయెల్ సరిహద్దుల వెంబడి భద్రతా మండలాల ఆవశ్యకతను ప్రస్తావించారు. ఇరాన్?పై సైనిక చర్యను తీవ్రతరం చేయాలా వద్దా అనే విషయంలో ట్రంప్? నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికి ఇజ్రాయెల్? చేస్తున్న ప్రయత్నంలో ఇది ఒక భాగమై ఉండవచ్చునని అమెరికా అధికారులు భావిస్తున్నారు. అలాగే, ఇరాన్‌తో సంఘర్షణ ఏ దిశగా సాగాలనే విషయంలో ట్రంప్, ఇజ్రాయెల్ మధ్య విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో కూడా ఈ నివేదికలు రావడం గమనార్హం. అయితే, ఈ తాజా వార్తలపై అధ్యక్షుడు ట్రంప్?నుంచి ఇంకా ఎటువంటి స్పందన వెలువడలేదు.

ఇజ్రాయెల్ అలర్ట్

కాగా, గత కొద్దిరోజులుగా అధ్యక్షుడు ట్రంప్?నకు వ్యతిరేకంగా వస్తున్న బెదిరింపులను అమెరికా నిఘా వర్గాలు పర్యవేక్షిస్తున్నాయి. కానీ, దీని గురించి ఇజ్రాయెల్ అలర్ట్ చేయడం ఈ మధ్యకాలంలో ఇదే మొదటిసారి. ట్రంప్ హత్యకు ఇరాన్ ఓ నిర్దిష్ట ప్రణాళికను రూపొందించినట్లు తమకు సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ అగ్రరాజ్యాన్ని నివేదించింది. ఇరాన్‌లో ఖమేనీ అంతిమయాత్ర జరిగిన సమయంలో నెతన్యాహు సర్కారు, ఈ సమాచారాన్ని అమెరికాకు అందజేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ కుట్రకు సంబంధించి కచ్చితమైన వివరాలేవీ తెలీలేదు.

'అమెరికా అధ్యక్షుడిని అడ్డు తొలగించాలి'

ఇదిలా ఉండగా, తనపై హత్య కుట్రల గురించి ట్రంప్ ఇటీవల తుర్కియేలో నాటో సదస్సు సమయంలో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడిని అడ్డు తొలగించాలని వారు (ఇరాన్‌ను ఉద్దేశిస్తూ) కోరుకుంటున్నారని, తాను అందరి హిట్ లిస్ట్‌లో ఉన్నానని ఆయన? వ్యాఖ్యానించారు. తుర్కియే నుంచి బయల్దేరిన అనంతరం మళ్లీ పాత విమానాన్నే వినియోగించారు ట్రంప్. వాస్తవానికి ఇటీవల అమెరికా అధ్యక్షుడి కోసం ఖతార్ ఓ అద్భుతమైన విమానాన్ని కానుకగా ఇచ్చింది. అప్పటి నుంచి ట్రంప్ అందులోనే ప్రయాణించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సుకు కూడా దాన్నే వినియోగించారు. కానీ, అక్కడి నుంచి తిరిగెళ్లే సమయంలో మాత్రం పాత ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణించడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని, సైనిక చర్యలను కొనసాగించాలని నెతన్యాహు వాదించగా, దాని విస్తృత ఆర్థిక పరిణామాల గురించి ఆందోళనల కారణంగా ట్రంప్ ఈ సంఘర్షణ నుంచి వైదొలగాలని కోరినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ విషయంపై గురువారం ఇద్దరు నాయకులు ఫోన్‌లో మాట్లాడుకున్నారని, తమ దేశాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడానికి అంగీకరించారని, గల్ఫ్‌లో అమెరికా ఇటీవలి కార్యకలాపాల గురించి చర్చించారని నెతన్యాహు కార్యాలయం పేర్కొంది.

ఖమేనీ అంతక్రియల్లో ట్రంప్?నకు వ్యతిరేకంగా నినాదాలు

మరోవైపు, ఇరాన్? మాజీ సుప్రీం లీడర్?, దివంగత అయతొల్లా అలీ ఖమేనీ అంతక్రియల సమయంలో ట్రంప్?నకు వ్యతిరేకంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. 'ట్రంప్?ను చంపేయాలి' అంటూ ఖమేనీ అంతక్రియల్లో పాల్గొన్న జనం నినాదాలు చేస్తూ గోడలపై రాశారు. గతంలో ట్రంప్ తొలి దఫా అధికారంలో ఉన్న సమయంలో ఇరాన్ సైనికాధికారి ఖాసిం సులేమానీ హత్యకు గురయ్యారు. ఈ ఘటన వెనుక అమెరికా హస్తం ఉందని టెహ్రాన్ చాలా కాలం నుంచి ఆరోపిస్తూ, అందుకు ప్రతీకారం తీర్చుకుంటామని చెబుతోంది.

# ఎల్‌నినో ప్రభావం, ఎగుమతులకు డిమాండ్

- బియ్యం ధరకు రెక్కలు



**టీ మీడియా ,జూలై 10 ,అమరావతి బ్యూరో :** పరబ్రహ్మ స్వరూపమైన అన్నం సామాన్యులకు భారంగా మారుతోంది. బియ్యం ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. కిలోకు రూ. 10 మేర పెరడగటంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది పండిన పంటను ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో కొనడం వల్ల రైతుల వద్ద ధాన్యం లేకుండా పోయింది. దీంతో ధాన్యానికి డిమాండ్ పెరగడంతో బియ్యం ధరలు పెరిగాయి. ఎల్‌నినో వల్ల ఈ సారి వరి సాగు తగ్గుతుందనే ఆలోచన కూడా మరో కారణంగా కనిపిస్తోంది. అసలు బియ్యం ధర పెరగడానికి కారణాలేంటి ? దీనిపై మిల్లర్ల మాటేంటి? వ్యాపారులు ఏం అంటున్నారు. అనేది ఇప్పుడు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

### వినియోగదారులపై అదనపు భారం

రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా బియ్యం వినియోగించే మన రాష్ట్రంలో ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడం ఆందోళన రేకిత్తిస్తోంది. రెండు నెలల క్రితం ధరలతో పోలిస్తే కిలోకు 10 రూపాయలకు పైగా పెరిగాయి. నాణ్యతను బట్టి పాతిక కిలోల బస్తాకు 200 నుంచి 300 వరకు వినియోగదారులపై అదనపు భారం పడింది. బీపీటీ రకాలు 25 కిలోల బస్తా 1500, హెచ్‌ఎమ్‌టి రకం 16 వందలకు చేరుకుంది. ధాన్యం లభ్యత తగ్గడంతో ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. 75 కిలోల ధాన్యం బస్తా ఇప్పుడు రకాలను బట్టి రూ. 2500 నుంచి రూ. 2800 వరకూ ఉంది. ప్రభుత్వం ఈ ఏడాది రైతులకు మంచి ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసింది. కృష్ణా డెల్టాలో ఎక్కువగా సాగు చేసే బీపీటీ రకాలన్ని కూడా కొనుగోలు చేసి పౌరసరఫరాల శాఖకు మళ్లించింది. ప్రభుత్వానికి అమ్మగా మిగిలిన ధాన్యాన్ని రైతులు వ్యాపారులకు విక్రయించారు.

### నాన్ బాస్మతి రకానికి డిమాండ్

రాష్ట్రంలో 2025 -26 ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల ఎకరాల్లో వరి సాగయింది. రబీలో అది 7 లక్షల ఎకరాలకే పరిమితమైంది. సాధారణంగా రబీలో 17 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా అందులో 10 లక్షల ఎకరాల్లో కోత పడింది. రబీ సీజన్‌లో పంట నుంచి మార్కెట్‌లోకి రావాల్సిన ధాన్యం తగ్గిపోవడం కూడా బియ్యం రేటు పెరగడానికి ఓ కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఈ ఏడాది విదేశాల నుంచి నాన్ బాస్మతి రకానికి డిమాండ్ పెరిగింది. ముంబయి వ్యాపారులు ఏపీ నుంచి ఎక్కువగా బియ్యం కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీని వల్ల మిల్లర్ల వద్ద నిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆడించి బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ గోదాముల్లో ఉంచారు. కాబట్టి పేదలకు అందించే రేషన్ బియ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ దుకాణాల్లో కొనేవారికి మాత్రం ధర భారం తప్పదు.

# విదేశాలకు వెళ్లే యువతే టార్గెట్

- నకిలీ సర్టిఫికెట్ల దందా

**టీ మీడియా ,జూలై 10, హైదరాబాద్ బ్యూరో :** హైదరబాద్ పాతబస్తీ వేదికగా ఓ దందా జరుగుతుందంటూ పోలీసులకు సమాచారం. రంగంలోకి దిగి సినీఫక్కీలో మాటు వేశారు. గంటల తరబడి పడిగాపులు. సమాచారం తప్పేమో వెనుతిరుగుదాం అనుకుంటుండగా సరిగ్గా అదే సమయంలో చేతిలో సంచితో ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడు. అతడి వద్ద దొరికిన వాటిని చూసి పోలీసులు ఖంగు తిన్నారు. ఇక వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టైంది. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు ఏంటి ఇలా కూడా చేయవచ్చా అని అవాక్కయ్యారు. పోలీసులను విస్మయానికి గురిచేసిన ఆ దందా ఏంటి? అక్కడ వారికి దొరికిన ఆధారాలేంటో తెలుసుకోవాలంటే ఈ కథనం చూడాల్సిందే. నిరుద్యోగ సమస్యలు, అక్కరకు రాని చదువులు యువతను పెడదారి పట్టేలా చేస్తున్నాయి. అనుకున్నది సాధించేందుకు ఎంతటి అడ్డదారినైనా తొక్కేందుకు వెనుకాడటం లేదు నేటితరం. ఎలాగైనా తమ ఆశయాన్ని సాధించాలన్నదే వారి తపన. అదే వారి బలహీనత. ఈ బలహీనతనే కొందరు తమ అక్రమార్జన కోసం పావుగా వాడుకుంటున్నారు. అడిగినంత చేతిలో పెడితే చాలు మనం అనుకున్నది ఇట్టే చేసేస్తారు. హాయి తమ జేబులు నింపుకుని వెళ్లిపోతారు. కానీ ఆ తర్వాత జరిగే పరిణామాల గురించి మాత్రం ఆలోచించరు. అసలేంటి ఆ దందా? ఆ దందాకి నిరుద్యోగానికి, విద్యార్థి భవిష్యత్‌కు ఉన్న సంబంధమేంటి?

### నకిలీ సర్టిఫికేట్ల తయారీ



విదేశాలకు వెళ్లి స్థిరపడాలనేది ఎంతోమంది కల. అది అందరికి సాధ్యం కాదు. వాటికి ప్రతిభ ఎంత ముఖ్యమో, చదువుల్లో మార్కుల పరిగణన అంతే ముఖ్యం. ఏటా లక్షల దరఖాస్తులు విదేశాల్లో చదువులు, కొలువుల కోసం వచ్చినా కొన్ని మాత్రమే ఆమోదం పొందుతాయి. ఆ కలను సాకారం చేసుకోలేని కొందరు తప్పుడు మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ఎలాగైనా విదేశాల్లో స్థిరపడాలన్నదే వారి ఆకాంక్ష. ఆ బలహీనతే పావుగా వాడుకుని అక్రమార్కులు పబ్బం గడుపుకునేందుకు నకిలీ సర్టిఫికేట్ల తయారీకి తెరలేపారు.

### వందల నకిలీ సర్టిఫికేట్లు

చదువు పూర్తి కాకపోయినా, సరైన అర్హతలు లేకపోయినా విదేశాల్లో ఉద్యోగాలు సాధించాలనుకున్న వారి ఆశలే పెట్టుబడిగా ఓ ముఠా నకిలీ సర్టిఫికేట్ల దందాను గుట్టుగా చేస్తోంది. తమకు చేతినిండా అడిగినంత పెడితే చాలు దేశంలో ప్రముఖ విద్యాసంస్థల నుంచి అక్కడ చదివినట్టుగా కావాల్సిన ధ్రువపత్రాలు మన చేతిలో ఉంటాయి. అలా వందల మంది నకిలీ సర్టిఫికేట్లు అందించి లక్షలు కూడబెట్టుకున్నారు దుండగులు. ఈ దందాపై ఈ నెల 7వ తేదీన మీర్‌చౌక్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. మాటు వేసి పక్కా ప్రణాళిక ప్రకారం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద లభ్యమైన బ్యాగు చూసిన పోలీసులు విస్మయానికి గురయ్యారు. అందులో దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన నకిలీ సర్టిఫికేట్లు కంటబయటపడ్డాయి. తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న ప్రఖ్యాత ఎస్?ఆర్?ఎమ్? ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పూణేలోని మహారాష్ట్ర స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ అండ్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్?కు చెందిన 12వ తరగతి సర్టిఫికేట్లను పోలీసులు గుర్తించారు. నిందితుడు చంద్రాయణగుట్టకు చెందిన అబ్దుల్ రషీద్ ఖాన్‌గా గుర్తించారు. నిందితుడు విదేశాలకు వెళ్లాలనుకునే వారిని టార్గెట్ చేస్తూ ఈ దందా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

# పంట మార్పిడి ద్వారా దిగుబడి ఆదాయం



**టిమీడియా, జూలై 10,కురవి:**పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులు, ఆదాయం జిల్లా ఉద్యాన ,పట్టు శాఖ అధికారి జినుగు మరియన్నా, మరిపెడ సహాయ వ్యవసాయ సంచాలకులు పన్మటీంటి మురళి రైతులకు సూచించారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో లింగ్యా తండా (కె) గ్రామంలో శుక్రవారం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు మరియు పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని వారు రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు రైతులకు ప్రభుత్వ సూచనలు, శాఖ అందిస్తున్న సేవలు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పంట నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వరి , గ్రామ సర్పంచ్ బాదావత్ కాంతి పంచాయతీ కార్యదర్శి ప్రవీణా,వీరన్న, రైతులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

• మండలం లో బంద్ విజయవంతం



**టిమీడియా, జులై10, కురవి:**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కురవి మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి వాసు, భగత్, రంజిత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంవత్సరం మొదలైన విద్యారంగ సమస్యలు పరిష్కరించట్లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండల కేంద్రంలోని ఉన్నటువంటి సంక్షేమస్తుల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన చెత్తకుండులకే పరిమితమయ్యాయి సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కల్లాగానే ఉండిపోయింది స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకులు నీరుడు ప్రణయ్, మట్టి ఉపేందర్,తుడం ఆంజనేయులు ఉజ్వల్, భరత్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశీలించిన

• -మున్సిపల్ చైర్మన్ ,కమిషనర్

**టీ మీడియా, జులై 10 ,పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లోని ఆరవ వార్డు లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ స్థానిక కౌన్సిలర్ తాటికొండ కృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు వార్డులోని పలు వీధుల్లో పర్యటించి ఇళ్ల మధ్య నిలిచిన నీటిని పరిశీలించారు అనంతరం చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన దోమల వ్యాప్తిని అరికట్టడానికి రోజున ఇళ్లలోని కూలర్లు సిమెంట్ తొట్లు పూల కుండీలలోని నీటిని తప్పనిసరిగా తొలగించి డ్రైడే పాటించాలన్నారు.మున్సిపల్ కమిషనర్ గణేష్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది నిరంతరం దోమల నివారణకు ఫాగింగ్ బ్లీచింగ్ పౌడర్ చల్లే పనులను చేపడుతున్నారని ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని కోరారు కౌన్సిలర్ తాటికొండ కృష్ణ మాట్లాడుతూ తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పి హెచ్ సిపరిశీలించిన సీపీఎం ప్రతినిధి బృందం

**టీ మీడియా, జులై 10 పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పి హెచ్ సి) ని సిపిఎం ప్రతినిధి బృందం సర్వే నిర్వహించడం జరిగింది పెబ్బేర్ హాస్పటల్లో డాక్టర్ పోస్టులు రెండు ఉండాలి ప్రస్తుతం ఆ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఆ స్థానంలో సబ్ సెంటర్లు పర్యవేక్షణ చేయాల్సిన డాక్టర్ పీ హెచ్ సి లో డ్యూటీ చేస్తున్నారు ఆ డాక్టర్ కు ఏడు సబ్ సెంటర్లు మండలంలో ఉన్నాయి .ఆ సబ్ సెంటర్ లను నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి గతంలో ఔట్ సోర్సింగ్ డాక్టర్లు పనిచేసేవారు ఇప్పుడు ఎవరూ లేకపోవడంతో రెండు డాక్టర్ రెగ్యులర్ పోస్టులు పెండింగ్ లో ఉన్నాయి ప్రస్తుతం హాస్పటల్ 30 పడకల ఆసుపత్రిగా పనులు జరుగుతున్నాయి వెంటనే 30 పడకల హాస్పిటల్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు స్టాఫ్ నర్స్ లు నాలుగు పోస్టులు ఇక్కడ అవసరం ఉండగా ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు వీరికి పని భారం పెరిగింది ఆస్పత్రి మొత్తంలో ఆరు బెడ్స్ మాత్రమే ఉన్నాయి రోగులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు రోజు హాస్పిటల్ కు ఓపి 100 నుండి 150 వరకు రోగులు వస్తున్నారు డాక్టర్లు లేకపోవడంతో ఉన్న డాక్టర్ కు పని భారం పెరిగింది పెబ్బేరు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్ కు వెళుతూ వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ డాక్టర్లను నియమించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు 30 పడకల హాస్పిటల్ ను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని పేద ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపరచాలని ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు సిపిఎం శాఖ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జి బాలయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రాములు మండల నాయకులు ఆర్ భాస్కర్ ఆర్ దేవన్న పి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వ్యక్తిపై కేసు

**టీ మీడియా ,జులై 10, ఆత్మకూరు :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మోట్లంపల్లి శివారులో వివిధ సర్వే నెంబర్లు గల 12 ఎకరాల భూమిని పుల్లరి సాయన్న సన్నాఫ్ పుల్లరి రాములు అనే వ్యక్తి నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తెచ్చి వీరాసతో ఒక్కడే చేసుకున్న విషయంలో రికార్డులను పరిశీలించగా డిస్ట్రిబ్యూషన్ రికార్డ్ ప్రకారం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ని పరిశీలించగా నెంబర్ తేడాలు ఉన్నందున అసలు సర్టిఫికేట్ కాదని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ఇంతకుముందు తాసిల్దార్ చాంద్ పాషా నీ సంప్రదించి అతని సంతకం తేడా ఉన్నట్టు తాను చేయలేదని వివరణ ఇచ్చారు. పుల్లరి సాయిలు పై కేసు చేయాల్సిందిగా ఎస్పైని కోరానని ఆత్మకు తాసిల్దార్ జి కే మోహన్ తెలిపారు. ఇట్టి సర్వే నెంబర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని తెలిపారు

# 14 రోజుల్లో 16 శాతమే సర్..

• మిగిలిన 15 రోజుల్లో 100 శాతం 'సర్' పూర్తయ్యేనా?

**టీ మీడియా ,జులై 10, హైదరాబాద్ బ్యూరో :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(సర్) ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేదు. ప్రక్రియ ప్రారంభమై 14 రోజులు గడిచినా కేవలం 16 శాతమే డిజిటలైజేషన్ పూర్తి కావడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఎన్యుమరేషన్ పత్రాల సమర్పణకు తుది గడువు ఈనెల 24తో ముగియనున్నది. ఇక 15 రోజుల్లో 100 శాతం లక్ష్యాన్ని ఎలా చేరుకుంటారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ దాదాపుగా పూర్తయింది. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఈ పత్రాలను అందజేశారు. అయితే ఓటర్ల నుంచి సేకరించిన పత్రా ల డిజిటలైజేషన్‌లో మాత్రం జాప్యం జరుగుతున్నది. మొదటి రెండు వారాల్లో 16 శాతం పనులే పూర్తికావడంతో, గడువు ముగిసేలోగా మిగిలిన 84 శాతం పనులను పూర్తిచేయడం అధికారులకు సవాల్‌గా మారింది.

నగరాల్లో నత్తనడక.. గ్రామాల్లో పరుగులు

ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల మధ్య వ్యత్యాసం కనిపిస్తున్నది. రాష్ట్రంలోని గ్రామీణ జిల్లాలు డిజిటలైజేషన్ పూర్తిలో ముందువరుసలో ఉండగా, అత్యధిక జనసాంద్రత కలిగిన జీహెచ్ఎంఎ (హైదరాబాద్) పరిధితోపాటు రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాలు, నగరాల పరిధిలోని జిల్లాల్లో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతున్నది. బుధవారం రాత్రి 8 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లా 50.93 శాతం ఫారాల డిజిటలైజేషన్‌తో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ 42.15 శాతంతో రెండోస్థానంలో, నల్లగొండ 39.61 శాతంతో మూడో స్థానంలో, ఖమ్మం 36.81 శాతంతో నాలుగో స్థానంలో, నిజామాబాద్ 30.39% శాతంతో ఐదోస్థానంలో ఉన్నాయి. మేడ్చల్ మలాజిగిరి జిల్లా లో కేవలం 1.76 శాతమే డిజిటలైజేషన్ పూర్తయింది. 47.36 లక్షల ఓటర్లు ఉన్న హైదరాబాద్ జిల్లాలో కేవలం 4.46 శాతమే పూర్తవగా, 36.99 లక్షల ఓటర్లు ఉన్న రంగారెడ్డి జిల్లాలో 5.49% మేరకే డిజిటలైజేషన్ జరిగింది.



## సమీపిస్తున్న గడువు..

ఎన్యుమరేషన్ పత్రాలు సమర్పించడానికి జూలై 24ను ఎన్నికల సంఘం తుది గడువుగా నిర్ణయించడంతో ఇక 15 రోజులే మిగిలుంది. నిర్మల్, నిజామాబాద్, నాగర్‌కర్నూల్, వనప ర్తి, జోగుళాంబ గద్వాల్, నల్లగొండ, జనగామ జిల్లాలు 100 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తిచేశాయి. హైదరాబాద్ జిల్లా 95.08 శాతం, వికారాబాద్ 96.88 శాతంతో పంపిణీలో వెనుకబడి ఉన్నాయి. రాష్ట్రంలో సగటున ఈఎఫ్‌ల పంపిణీ 98.70 శాతం పూర్తయింది. ఎన్యుమరేషన్ పత్రాల డిజిటలైజేషన్ మాత్రం 15.71 శాతానికే చేరింది.

# ఆకాశం వైపు చూస్తున్న రైతులు

• వానలు లేక రైతులు విలవిల



**టీ మీడియా, జులై 9, ఆత్మకూరు :**వనపర్తి జిల్లా ఆత్మకూరు అమరచింత మండలాల రైతుల పరిస్థితి దిక్కు తోచని విధంగా ఉంది. ఉరుములు వస్తున్నాయి వాన పడడానికి వాతావరణం అనుకూలంగా ఉంది ఇక వాన పడుతుంది , రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్న సమయంలో ముసురు వర్షం పడి రైతులను నిండా ముంచుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 40 రోజులైనా వానలు లేక రైతులు విలవిలలాడుతున్నారు వానలు కురుస్తాయని నమ్మకంతో ఇప్పటికే రైతులు విత్తనాలు కొన్ని లక్షల ఎకరాలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మృగశిర ఆరుద్ర అయిపోయి వానలు అప్పుడప్పుడు చిరుజల్లులా పడుతుంటే వేసిన విత్తనాలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాలు పాలైతున్నారు. కొన్నిచోట్ల రెండు మూడు సార్లు విత్తనాలు వేసిన వర్షాలు కురవడం లేదు. డాక్టర్లు టాంకర్ల ద్వారా డ్రిప్ సిస్టం ద్వారా మొక్కముక్కకు నీరు అందిస్తున్నారు. వర్షం పడాలని రైతులు తమ గ్రామాలలో ఉన్న దేవత విగ్రహాలకు అభిషేకాలు చేస్తున్నరు. పైనుండి వరద నీరు లేకపోవడంతో జూరాల ప్రాజెక్టు వేలవేల పోతుంది. ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో రైతులకు కాలువల ద్వారా నీటి విడుదల చేయడం లేదు. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం ఆరు టిఎంసి నీళ్లు ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఈ ఆరు టీఎంసీల నీరు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు తాగునీటి అవసరాల కొరకు ఉపయోగించాలని అధికారులు అంటున్నారు. చిరాల ప్రాజెక్టు కాలువలపై ఆధార పడ్డ రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. గత సంవత్సరంలో జూరాల లో నీరు పుష్కలంగా ఉండేది ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో నీళ్ల లేక రైతులకు నీటి విడుదల చేయడం లేదని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరం జూరాల ప్రాజెక్టు కింద 50 వేల ఎకరాల సాగు ఉండేది. తాగునీటి విషయంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు జూరాల ప్రాజెక్టు గుండెకాయ లాంటిది. వర్షాల జడలేక ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు అల్లాడిపోతున్నారు. వర్షాలు విస్తారంగా పడితే పాలమూరు జిల్లా రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో పంటలు వేస్తారు లేదంటే రైతు కఠిన పరిస్థితి ఎదుర్కొంటాడు.

# యస్ ఐ ఆర్ తో సామన్య ప్రజలు ఇబ్బందులు

• మాజి యం. యల్. ఎ రెడ్యానాయక్



**టిమీడియా, జులై10,కురవి:**ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఓటర్లకు తీవ్ర తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఫారాలను నింపడంలో సరైన అవగాహన లేకపోవడం, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వచ్చి సహాయం చేయకపోవడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని డోర్నకల్ నియోజకవర్గ మాజి యం. యల్. ఎ రెడ్యానాయక్ అన్నారు.నేడు కురవి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో జరిగిన పత్రికా సమావేశంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ సర్ ప్రక్రియలో 2002 ఓటర్ల జాబితా నుంచి బంధువుల వివరాలు తీసుకునే నిబంధనను తొలగించి ఓటర్లకు సడలింపు కలిగే విధంగా చేయాలని అన్నారు, 2002 నిబంధనను పూర్తిగా తొలగించి సర్ ప్రక్రియను వేగవంతము చేయాలని అన్నారు. బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటర్ ను కలిసి వారి యొక్క వివరాలు తెలుసుకునీ నమోదు చేయాలని అన్నారు. కొంతమంది బీఎల్ఓ లు ఓటరు దగ్గరికి వెళ్లకుండా ఫారాలు వారికి ఇచ్చి మీరే నింపండి అని చెప్తున్నారని అన్నారు, ఈ విధంగా చేయడం వల్ల నిరక్షరాస్యులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ా×= ప్రక్రియ చివరి తేదీ దగ్గర పడుతుండడం అదేవిధంగా ఇప్పటివరకు కనీసం 20% నమోదు కాకపోవడం చూస్తుంటే సర్ ప్రక్రియ గడువు తేదీని మరో నెల పొడిగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సర్ ప్రక్రియలో కొత్తగా వివాహమైన మహిళలకు వారి తల్లిదండ్రుల వివరాలు అడుగుతున్నారని, ఆ విధంగా అడగడం వల్ల చాలా ఇబ్బంది అవుతుందని,వారి తల్లిదండ్రులు వివిధ ప్రాంతాల్లో ఉండడం వలన కొత్తగా వివాహమైన మహిళలకు 2002 లిస్టు వివరాలు సేకరించడం ఇబ్బందిగా ఉందని అన్నారు,వారి అత్తమామల 2002 లిస్టు వివరాలు తీసుకొని నమోదు చేస్తే సర్ ప్రక్రియ తొందరగా పూర్తి అవుతుందని అన్నారు.దీూఉ లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి ప్రతి ఓటరు ను కలిసే విధంగా ఆదేశాలు పై అధికారులు ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ సమావేశంలో బారాస జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్యా,ఆర్. బి. యస్ మండల మాజీ అధ్యక్షుడు ముండ్ల రమేష్,కురవి ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజు నాయక్,మండల బారాస నాయకులు , భోజు నాయక్,పెద్ది వెంకన్న,సంగెం భరత్, సర్పంచ్ లు భూక్య శోభన్,బాదావత్ వీరన్న,నాయకులు బీకోజి నాయక్,ఇరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.2.19 లక్షల పోస్టల్ భీమా క్లెయిమ్ అందజేత



**టీ మీడియా,జులై10,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చింతల వజ్రం కారేపల్లి పోస్టాఫీసు ద్వారా రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ) పాలసీ తీసుకున్నారు.ఇటీవల ఆమె మృతి చెందడంతో పాలసీకి సంబంధించిన క్లెయిమ్ మొత్తం రూ.2,19,000ను నామినీ అయిన ఆమె భర్త చింతల శ్రీనుకు శుక్రవారం అందజేశారు.ఈ మొత్తాన్ని కారేపల్లి సబ్ పోస్టుమాస్టర్ కే. ప్రశాంత్,పోస్టల్ ఏజెంట్ ఎండీ.రియాజ్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారత తపాలా శాఖ ప్రజలకు అనేక రకాల పొదుపు పథకాలతో పాటు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి భీమా సేవలను కూడా అందిస్తున్నదని తెలిపారు.తక్కువ ప్రీమియంతో కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే పోస్టల్ భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ,పొదుపు పథకాలను తపాలా శాఖ ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

• సమస్యల పరిష్కారానికి డిమాండ్




**టీ మీడియా,జులై10, సింగరేణి (కారేపల్లి):**విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం సింగరేణి మండలంలోని కారేపల్లిలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది.ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు.ఈ సందర్భంగా కారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకుడు చిలుముల భరత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూనే,ప్రస్తుతం ఉన్న ఆశ్రమ పాఠశాలలు,ప్రభుత్వ హాస్టళ్లు,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కారేపల్లిలో బీసీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించడంతో పాటు ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి,విద్యను కార్పొరేటీకరణ నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్,శరత్,విష్ణు,సాయిరాం, అనిల్,ఏఐఎస్ఎఫ్ నాయకుడు చెన్నంశెట్టి ఆకాష్ సాయి,పీడీఎస్‌యూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీటిని ఆదా చేసే ప్రతిజ్ఞ

**టీ మీడియా, జులై 10 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయంలో 'క్యాచ్ ది రెయిన్' ప్రచారంలో భాగంగా 'నీటిని ఆదా చేసే' ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ , వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు స్థానిక ప్రజలు ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వార్డు కు పోయి అక్కడి ప్రజలతో నీటిని ఎలా ఆదా చేయాలి అనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్తామని కమిషనర్ అన్నారు.




# ఆర్టీసీ బస్సు ఎత్తుకెళ్లిన మందుబాబు..

-21కి.మీ. తీసుకెళ్లి యాక్సిడెంట్

**టీ మీడియా ,జులై 10, జనగామ :** మత్తులో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. జనగామ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును ఎత్తుకెళ్లాడు. దాదాపు 21 కిలోమీటర్లు నడుపుకుంటూ వెళ్లిన తర్వాత బస్సు అదుపు తప్పడంతో సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. పాలకుర్తికి చెందిన వెంకన్న గురువారం రాత్రి జనగామ బస్టాండ్‌లో పార్క్ చేసి ఉన్న ఆర్టీసీ బస్సును తీసుకుని సూర్యాపేట వైపు దాదాపు 21కిలోమీటర్లు వెళ్లాడు. సింగరాజుపల్లి టోల్‌ప్లాజా సమీపానికి చేరుకున్న తర్వాత బస్సు అదుపుతప్పడంతో రోడ్డుపక్కన ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. దీంతో బస్సు అక్కడే ఆగిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంకన్నను విచారించారు. డిపో నుంచి బస్సును ఎందుకు తీసుకొచ్చావని ప్రశ్నించగా.. ఊరికే ట్రయల్ వేద్దామని బస్సు నడిపానని మందుబాబు సమాధానమిచ్చాడు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# సన్మానించిన కౌన్సిలర్‌లు

**టీ మీడియా, జులై 10 పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కమిషనర్‌ను బీఆర్ఎస్ నాయకులు, , కౌన్సిలర్ లు కలిసి పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాలు తాగునీటి సరఫరా రోడ్లు డ్రైనేజీతో పాటు ఇతర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి శంకర్ నాయుడు మన్యం సాయి సహదేవుడు నరేష్ మహేష్ రాములు ఎల్లయ్య గోనెల గణేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ ఐ అర్ లో బి ఆర్ ఎస్ నాయకులు

**టీ మీడియా, జులై 10 ,పెబ్బేరు :**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఎస్ ఐ అర్ కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ పట్టణంలో1వ వార్డ్ లో ప్రతి ఇంటికి తిరిగి ఎస్ ఐ అర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గూర్చి వార్డ్ ప్రజలకు చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ కరుణాశ్రీ సాయినాథ్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి గోవర్ధన్ రెడ్డి వసంతరావు రమేష్ గౌడ్ రాములు సురేష్ భారతి భగవంత్ అఖిలచారి రమేష్ తడితరులు పోల్గొన్నారు.

# బందు విజయవంతం

- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేష్

**టి మీడియా, జులై 10,ఖమ్మం**



విద్యారంగా సమస్యలు పరిష్కారానికై శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బందు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేష్ మాట్లాడుతు.. 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి కఠిన నియంత్రణలు అమలు చేయాలనీ,పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలనీ, పెండింగ్ లో ఉన్న 7 వేల కోట్ల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు పాపిట్ల సత్యనారాయణ నాయకులు, ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు శ్రీనివాస్, సాయి, మహేష్, సాయి, ఉదయ్, గౌరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ చేసిన కార్లకు నిప్పు

**టీ మీడియా ,జూలై 10, రాజన్న సిరిసిల్ల :**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలకేంద్రంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు కార్లకు నిప్పంటించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనలో రెండు కార్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఆస్తి నష్టం భారీగా జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన రెండు కార్ల వద్దకు అర్ధరాత్రి వచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయారు. మంటలు వేగంగా వ్యాపించడంతో రెండు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే రెండు కార్లు పూర్తిగా కాలిపోయాయి.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు, నిందితులను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కేటీఆర్‌ను కలిసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**టీ మీడియా ,జూలై 10, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి తనను పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంపిక చేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, సహకరించిన కేటీఆర్‌కు వద్దిరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు కేటీఆర్ పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వద్దిరాజు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించిన కేఆర్ సురేశ్‌రెడ్డి పదవీకాలం ఇటీవల ముగిసిన నేపథ్యంలో ఆయన స్థానంలో వద్దిరాజును ఎంపిక చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన రవిచంద్ర బహుజనులకు, పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన కేసీఆర్ రెండోసారి రాజ్యసభకు ఎంపిక చేశారు. గతంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్న డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్ శాసనమండలికి వెళ్లారు. ఆయన స్థానంలో తొలిసారి వద్దిరాజును రాజ్యసభకు పంపించారు. తాజాగా రెండోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయనతోపాటు రాజ్యసభలో బీఆర్ఎస్ సభ్యులుగా దీవకొండ దామోదర్‌రావు, బండి పార్థ సారథిరెడ్డి కొనసాగుతున్నారు. రవిచంద్ర 2030 ఏప్రిల్ వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. ప్రస్తుతం ఆయన పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయిసంఘం, బొగ్గు గనుల శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

### కేసీఆర్, కేటీఆర్‌కు కృతజ్ఞతలు

తనపై నమ్మకం ఉంచి తనను పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంపిక చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, సహకరించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వద్దిరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. బలహీన వర్గాలకు చెందిన తనను రెండుసార్లు రాజ్యసభకు పంపించడమే కాకుండా పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం ఎంతో సంతోషంగా ఉన్నదని చెప్పారు. తనపై ఉంచిన గురుతర బాధ్యతను వినమ్రంగా స్వీకరిస్తానని, తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంట్‌లో మరింత బలంగా వినిపిస్తానని తెలిపారు. పార్టీ పటిష్టానికి, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ఉద్ఘాటించారు.

# జెనిసెస్ సంస్థ భారీ మోసం

- లాభాల ఆశ చూపి రూ.48కోట్లు స్వాహా

**టీ మీడియా ,జూలై 10 , కాకినాడ :**



స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరిట కాకినాడ కేంద్రంగా భారీ మోసం వెలుగు చూసింది. అధిక లాభాల ఆశచూపి కోట్ల రూపాయలు సేకరించి ఖాతాదారులను బురిడీ కొట్టించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు 3వేల మంది నుంచి 48కోట్ల రూపాయలు సేకరించి మోసగించారు. ఈ వ్యవహారంలో ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్లను సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. బాధితుల్లో పోలీసులూ ఉన్నట్లు సమాచారం.

### బాధితుల ఆందోళన

కాకినాడకి చెందిన ఆల్మైటి జెనిసెస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ అనే సంస్థ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు ఇస్తామంటూ ప్రజలను నమ్మించింది. లక్ష పెట్టుబడి పెడితే నెలకు 15 వేల చొప్పున 10 నెలలు చెల్లిస్తామన్నారు. 12వేల 500 రూపాయల చొప్పున మరో 10 నెలలు ఇస్తామన్నారు. ఇలా అసలు, లాభం కలిపి 4లక్షలు ఇస్తామని ఈ సంస్థ ఆశ చూపి కోట్లలో నగదు సేకరించింది. సామాన్యులు, కూలీలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, వైద్యులు సైతం లక్ష నుంచి 50 లక్షల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. కొన్ని నెలలు సక్రమంగా చెల్లించి తర్వాత నిలిపేయడంతో ఇటీవల బాధితులంతా ఆల్మైటి జెనిసెస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఆరుగురు ఖాతాదారులు సర్పవరం ఠాణాలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఆల్మైటి జెనిసెస్ సంస్థకి తెలుగు రాష్ట్రాల్లో నాలుగు శాఖలు ఉన్నాయి. అధిక లాభాలు ఆశ చూపడంతో పెద్ద సంఖ్యలో ఖాతాదారులు పెట్టుబడులు పెట్టారు. 2 రాష్ట్రాల్లో సుమారు 7వేల మందికిపైగా ఖాతాదారులున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే 3వేల మంది నుంచి 48 కోట్ల రూపాయలు సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంకా 37 కోట్లు చెల్లించాల్సి ఉంది. డైరెక్టర్ మోజేష్ బ్యాంకు ఖాతాల్లో తగిన నిల్వలు లేకపోవడం, ఆస్తులు కనిపించకపోవడంతో ఖాతాదారులను మోసగించాలనే ఈ సంస్థను నడుపుతున్నారని పోలీసులు భావిస్తున్నారు.మోజేష్ అనే వ్యక్తి పిఠాపురానికి చెందిన వ్యక్తి అని బాధితులు చెబుతున్నారు. పెట్టుబడి పెట్టాక కొన్ని నెలలు బాగనే చెల్లించి ఫిబ్రవరి నుంచి చెల్లింపులు నిలిపివేసినట్లు బాధితులు వాపోయారు. న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకుల కొత్త రకం ధందా

- అక్రమ పుస్తకాల -స్టాల్స్.,అనుమతులు లేని నిర్మాణాలు
- ఇప్పుడు రోడ్లపైనే శాశ్వత బ్యారికేడ్లు








**టీ మీడియా ,జూలై 10, ఖమ్మం/ఖమ్మం రూరల్:** జిల్లాలో కొందరు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు కొత్త తరహా ఆక్రమణలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలల ఆవరణలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేస్తున్న వ్యవహారం వెలుగులోకి రాగా, తాజాగా జనావాసాల మధ్య ఉన్న రోడ్లపై పోలీసు బ్యారికేడ్లను తలపించే విధంగా శాశ్వత ఇనుప బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం, ఈ బ్యారికేడ్ల కారణంగా ప్రజలకు, అత్యవసర సేవల వాహనాలకు, అలాగే విద్యార్థులను తీసుకువెళ్లే ఇతర వాహనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వ రహదారులను ఎలాంటి అనుమతులతో ఈ విధంగా ఆక్రమిస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు సంబంధిత శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, విద్యాశాఖ ఈ అంశంపై విచారణ చేపట్టి, అక్రమంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించాలని కోరుతున్నారు.

### టీ మీడియా ప్రశ్నలు

రోడ్లపై శాశ్వత బ్యారికేడ్లు ఏర్పాటు చేసేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?ప్రభుత్వ భూములు, రహదారులను ఆక్రమించే హక్కు ప్రైవేట్ సంస్థలకు ఉందా?సంబంధిత శాఖలు ఈ అంశంపై చర్యలు తీసుకుంటాయా? మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమ నిర్మాణమా?

### అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం

ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో, మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల భవనంపై అనుమతులు లేకుండానే అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, ఇప్పటికే ఈ భవనానికి సంబంధించి పలు అనుమతులు లేని నిర్మాణాలు జరిగాయని గతంలో కూడా ఆరోపణలు వచ్చాయని చెబుతున్నారు. ప్రస్తుతం మరో అంతస్తు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నిర్మాణ పనుల కోసం భారీ స్కాఫోల్డింగ్ ఏర్పాటు చేసి పనులు కొనసాగుతుండగా, మున్సిపల్ అనుమతులు, బిల్డింగ్ ప్లాన్, నిర్మాణ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.నిర్మాణానికి మున్సిపల్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా? ఆమోదించబడిన బిల్డింగ్ ప్లాన్‌కు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? భవన నిర్మాణ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారికంగా ఎలాంటి సమాచారం వెల్లడికాకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రత్యేకించి పాఠశాల భవనం కావడంతో విద్యార్థుల భద్రత అత్యంత కీలకమని స్థానికులు పేర్కొంటున్నారు. నిర్మాణ పనుల సమయంలో భద్రతా చర్యలు పాటించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ కార్యాలయానికి అతి సమీపంలోనే నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే వెంటనే నిలిపివేసి, సంబంధిత పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశంపై మున్సిపల్ అధికారులు స్పందించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఆమోదిత ప్రణాళిక, నిబంధనల అమలుపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రజల డిమాండ్లు

భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలి.నిర్మాణంపై మున్సిపల్ అధికారులు తక్షణ తనిఖీ నిర్వహించాలి.అక్రమ నిర్మాణమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.ప్రజల భద్రతకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలి.

### అనుమతి లేదు

పాఠశాల భవనం పై అదనపు నిర్మాణం కు మున్సిపల్ అనుమతి లేదు అని ఎదులాపురం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి టీ మీడియా కీ వివరణ ఇచ్చాను. అక్రమ నిర్మాణం గురించి దృష్టికి వచ్చింది నోటీస్ లు ఇస్తాము అన్నారు.

# భారీ స్క్రీన్‌పై వేదమంత్రాలు..

- ఉంగరాలు మార్చుకున్న జంట

**టీ మీడియా ,జూలై 10, కర్నూలు :**



వధూవరులు ఇద్దరూ అమెరికాలో ఉన్నారు కానీ వీరిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఇద్దరి పేరెంట్స్ బంధు వర్గాలు అర్చకులు అందరూ కర్నూలులో ఉండి వీళ్లు లేకుండానే ఎంగేజ్మెంట్ ఘనంగా పూర్తయింది. అంటే అబ్బాయి, అమ్మాయి లేకుండానే ఇలా ఆన్లైన్ లోనే వేడుక చేసారు. ఇటీవలే ఈ ట్రెండ్ ఎంతగా పెరిగిపోయిందో అందరికి తెలుసు. వధూవరులు ఇద్దరూ అమెరికాలో ఉన్నారు కానీ వీరిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఇద్దరి పేరెంట్స్ బంధు వర్గాలు అర్చకులు అందరూ కర్నూలులో ఉండి వీళ్లు లేకుండానే ఎంగేజ్మెంట్ ఘనంగా పూర్తయింది. అంటే అబ్బాయి, అమ్మాయి లేకుండానే ఇలా ఆన్లైన్ లోనే వేడుక చేసారు. ఇటీవలే ఈ ట్రెండ్ ఎంతగా పెరిగిపోయిందో అందరికి తెలుసు.ప్రస్తుతం అంతా ఆన్లైన్ మయమైంది. వివాహ నిశ్చితార్థాలు కూడా ఆన్లైన్లోనే జరుగుతున్నాయి. అమెరికాలోని విస్కాన్సిన్ స్టేట్లో నూతన జంట ఉండగా కర్నూలు నుంచి తల్లిదండ్రులు గ్రాండ్ ఎంగేజ్మెంట్ నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హెల్త్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న టి. గోవిందస్వామి శివశ్యామల కుమారి దంపతుల కుమార్తె మేఘన అమెరికాలో సైంటిస్టుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అంతా ఆన్లైన్ మయమైంది. వివాహ నిశ్చితార్థాలు కూడా ఆన్లైన్లోనే జరుగుతున్నాయి. అమెరికాలోని విస్కాన్సిన్ స్టేట్లో నూతన జంట ఉండగా కర్నూలు నుంచి తల్లిదండ్రులు గ్రాండ్ ఎంగేజ్మెంట్ నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హెల్త్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న టి. గోవిందస్వామి శివశ్యామల కుమారి దంపతుల కుమార్తె మేఘన అమెరికాలో సైంటిస్టుగా పనిచేస్తున్నారు.తిరుపతికి చెందిన కుమార్ బాబు శ్రీదేవి దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ అమెరికాలోనే సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. ఇద్దరూ ఇష్టపడ్డారు ప్రేమించుకున్నారు పెళ్లి వరకు వచ్చింది ఈ విషయాన్ని పెద్దలకు చెప్పడంతో అంగీకరించారు. దీంతో పెళ్లి అంగరంగ వైభవంగా చేయాలి అనుకున్నారు.తిరుపతికి చెందిన కుమార్ బాబు శ్రీదేవి దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ అమెరికాలోనే సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. ఇద్దరూ ఇష్టపడ్డారు ప్రేమించుకున్నారు పెళ్లి వరకు వచ్చింది ఈ విషయాన్ని పెద్దలకు చెప్పడంతో అంగీకరించారు. దీంతో పెళ్లి అంగరంగ వైభవంగా చేయాలి అనుకున్నారు.అమెరికా నుంచి రావడానికి వీసా సమస్యలు ఉన్నందువల్ల ఆన్లైన్లోనే నిశ్చితార్థం చేయాలని నిర్ణయించారు .నగర శివారులోని హోటల్లో సరిగా నిన్న ఉదయం 11 గంటలకు నిశ్చితార్థం జరిగింది. ఆ సమయంలో అమెరికాలో అర్ధరాత్రి 12 .1/2 గంటలు అయింది. భారీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఇండియాలో పురోహితుడు వేదమంత్రాలు చదువుతూ ఉండగా అమెరికాలో ఉన్న జంట ఉంగరాలను పూలదండలను మార్చుకున్నారు. అమెరికా నుంచి రావడానికి వీసా సమస్యలు ఉన్నందువల్ల ఆన్లైన్లోనే నిశ్చితార్థం చేయాలని నిర్ణయించారు .నగర శివారులోని హోటల్లో సరిగా నిన్న ఉదయం 11 గంటలకు నిశ్చితార్థం జరిగింది. ఆ సమయంలో అమెరికాలో అర్ధరాత్రి 12 .1/2 గంటలు అయింది. భారీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఇండియాలో పురోహితుడు వేదమంత్రాలు చదువుతూ ఉండగా అమెరికాలో ఉన్న జంట ఉంగరాలను పూలదండలను మార్చుకున్నారు.ఆన్లైన్లో ఎంగేజ్మెంట్ జరుపుకున్న ఈ జంట పెళ్లి అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఆగస్టు 30న జరుగుతుంది. చివరకు ఎంగేజ్మెంట్ కూడా ఆన్లైన్లోనే జరగడం పట్ల అందరూ చర్చించుకున్నారు రానున్న రోజుల్లో ఇంకా ఎలాంటి టెక్నాలజీ వస్తుందో అని అందరూ చర్చించుకున్నారు.ఆన్లైన్లో ఎంగేజ్మెంట్ జరుపుకున్న ఈ జంట పెళ్లి అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఆగస్టు 30న జరుగుతుంది. చివరకు ఎంగేజ్మెంట్ కూడా ఆన్లైన్లోనే జరగడం పట్ల అందరూ చర్చించుకున్నారు రానున్న రోజుల్లో ఇంకా ఎలాంటి టెక్నాలజీ వస్తుందో అని అందరూ చర్చించుకున్నారు.

# వజ్రాల నగరంలో తీవ్ర విషాదం

**టీ మీడియా ,జూలై 10, ఢిల్లీ బ్యూరో :**



గుజరాత్‌లోని వజ్రాల నగరం సూరత్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. గత కొన్ని రోజులుగా కురిసిన కుండపోత వానలు సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం వరద నీరు క్రమంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ, నగరంలో జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం భయంకరమైన చిత్రం ఇప్పుడు స్పష్టంగా వెలుగులోకి వస్తోంది. నీరు తగ్గుతున్న కొద్దీ బురద కుప్పలు, శిథిలాల మధ్య నుండి మృతదేహాలు బయటపడుతుండటం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గత 24 గంటల్లోనే నగరంలోని వివిధ ప్రాంతాల నుండి మరో 13 మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశాయి. దీంతో ఈ వరద బీభత్సానికి బలైన వారి మొత్తం సంఖ్య అధికారికంగా 41కి చేరుకుంది. నిరంతరం శవాలు లభ్యమవుతుండటంతో సూరత్ నగరమంతటా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ వరదల ధాటికి నగరంలోని పలు ప్రాంతాలు పూర్తిగా లీనమైపోయాయి. ముఖ్యంగా లింబాయత్, ఖర్వాస, సరోలి, భేస్తాన్, అమ్రోలి, వాలక్ పాటియా వంటి లోతట్టు ప్రాంతాలు వరద ఉధృతికి నిలువునా మునిగిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల ఈ ప్రాంతాల్లోని మురికివాడలు పూర్తిగా కొట్టుకుపోగా, వందలాది బహుళ అంతస్తుల భవనాల సెల్లార్లు నీట మునిగాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివాసితులు సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాల్సి వచ్చింది.ప్రస్తుతం వరద నీటి మట్టం తగ్గుతుండటంతో, పేరుకుపోయిన బురద, శిథిలాలను తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది. అయితే ఈ క్రమంలోనే నీటితో నిండిన గోతులు, డ్రైనేజీలు, సెల్లార్ల నుండి మృతదేహాలు బయటపడుతున్నాయి. అధికారులు గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశారు. లభ్యమైన మృతదేహాలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం, పోస్ట్‌మార్టం ప్రక్రియలను పూర్తి చేయడం ప్రస్తుతం పరిపాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాలుగా మారింది. ఇంకా ఎవరైనా తప్పిపోయారా అనే కోణంలో ప్రతి వీధిని జల్లెడ పడుతున్నారు.వరదలు సృష్టించిన విధ్వంసం నుండి నగరం ఇంకా కోలుకోలేదు. సహాయక, పారిశుధ్య పనులు జరుగుతున్నప్పటికీ, ప్రభావిత ప్రాంతాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇళ్లలో, రోడ్లపై అడుగుల మేర బురద, మురికి మందపాటి పొరలుగా పేరుకుపోయి ఉన్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. త్రాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినడంతో స్వచ్ఛమైన నీరు దొరక్క జనం అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ సన్నద్ధత లోపించిందని, సకాలంలో సహాయక చర్యలు అందలేదని స్థానికులు తీవ్ర అసంతృప్తి మరియు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు, ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగి పారిశుధ్య, వైద్య, సర్వే కార్యకలాపాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తోంది. అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లడం, మందుల పంపిణీ చేస్తున్నారు. వరద నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే బృందాలు రంగంలోకి దిగాయి. బాధితులకు తక్షణ సహాయం, రేషన్ అందజేస్తున్నామని, నగరంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు ఎదురైనప్పుడు నగర డ్రైనేజీ వ్యవస్థను తట్టుకునేలా మార్చాలనే డిమాండ్ కూడా ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.



# జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం..

- సినీ నటుడు ధర్మ మహేశ్ ఇంట్లోకి దూసుకెళ్లిన వైనం

**టీ మీడియా ,జూలై 10, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో ఓ వ్యక్తి కారును అతివేగంగా నడిపిస్తూ.. నటుడు ధర్మ మహేశ్ ఇంట్లోకి దూసుకెళ్లాడు. ఈ ఘటనపై ధర్మ మహేశ్ కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్ష?ృప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రైల్వే స్టేషన్‌లో పసికందును వదిలేసిన తల్లి..

**టీ మీడియా ,జూలై 10, మాగనూరు :** నారాయణపేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్‌లో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని ఓ మహిళ నవజాత మగ పసికందును రైల్వే స్టేషన్ ఆవరణలో వదిలేసి వెళ్లిపోవడం కలకలం రేపింది. శుక్రవారం ఉదయం పసికందు ఏడుపు వినిపించడంతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది గమనించారు. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు శిశువును వైద్య పరీక్షల నిమిత్తం సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా, పసికందును వదిలేసి వెళ్లిన మహిళ ఎవరు? ఏ పరిస్థితుల్లో ఈ ఘటనకు పాల్పడింది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇలా పసికందును వదిలేసి వెళ్లడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



# నందల్ గ్యాంగ్‌లోని నలుగురు హతం

**టీ మీడియా ,జూలై 10, ఢిల్లీ బ్యూరో :** హరియాణాలోని ప్రముఖ పారిశ్రామిక నగరం గురుగ్రామ్‌లో తీవ్ర కలకలం రేపిన ఘటనలో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ స్టర్ దీపక్ నందల్ ముఠాకు చెందిన నలుగురు దుండగులను పోలీసులు ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. ఈ ముఠా సభ్యులు గురుగ్రామ్‌లోని ఒక ప్రముఖ వ్యాపారవేత్త ఇంట్లోకి అక్రమంగా చొరబడి, తుపాకులతో కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి కోట్ల రూపాయల లంచం డిమాండ్ చేశారు. అయితే, బాధితులు అత్యంత చాకచక్యంగా పోలీసులకు సమాచారం అందించడంతో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు క్షణాల వ్యవధిలో సదరు వ్యాపారవేత్త నివాసాన్ని చుట్టుముట్టాయి. దుండగులను లొంగిపోవాల్సిందిగా పోలీసులు హెచ్చరించినప్పటికీ, వారు పోలీసులపైకే ఎదురుకాల్పులకు తెగబడటంతో, ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు నేరస్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.